సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం । 7 । ఆగస్టు । 2024



ఏజెన్సీలో 'బైక్' అంబులెన్స్‌లు

ఏజెన్సీలో రహదారులు సరిగా లేని గ్రామాల్లో అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు బైక్ అంబులెన్స్'లు సిద్ధమయ్యాయి. 8లో



విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం

అటవీ సంపదకు హానీ చేయకపోతే పోడు భూముల్లో సాగుకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఐటీడీఏ పీఓ తెలిపారు. 8లో

గరిష్టం / కనిష్టం
27° / 24°

వాతావరణం

జిల్లాలో బుధవారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. కొన్ని చోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

కనులపండువగా రామయ్య నిత్యకలాణం



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణ వేడుక మంగళ వారం కమనీయంగా సాగింది. తెల్లవారు జామున గర్భగుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం చేశారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోప వీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాగా, మంగళవారాన్ని పురస్కరించుకుని శ్రీ అభ యాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం జరిపించారు.

ఎంబీబీఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సింగరేణి(కొత్తగూడెం): కాళోజీ నారాయ ణరావు హెల్త్ యూనివర్సిటీ పరిధి రామగుండం లోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి సిం గరేణి అధికారులు, కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు కేటాయించినట్లు హెచ్‌ఆర్‌డీ జీఎం కృ ష్ణయ్య తెలిపారు. నీట్ ర్యాంకు ఆధారంగా సం బంధిత ఏరియా హెచ్‌ఓడీల ద్వారా హెచ్‌ఆర్‌డీ కార్యాలయానికి gmhrd@scclmines. com మెయిల్ ద్వారా ఈనెల 10లోగా దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. అర్హతల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

భద్రాద్రి ఆలయంలో ఉద్యోగుల బదిలీ

రికార్డ్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు

భద్రాచలంటౌన్/పాల్వంచ రూరల్: భద్రాచలం లోని శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానం లో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు ఉద్యోగు లను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఆలయ శానిటేషన్ ఇన్‌స్పె క్టర్ రామారావును బాసరకు, సూపరింటెండెం ట్ నిరంజన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, ఏఈఓ భవానీ రామకృష్ణను యాదగిరిగు ట్టకు, మరో జూనియర్ అసిస్టెంట్ వీవీకేవీ.సత్య నారాయణను వేములవాడకు బదిలీ చేశారు. కాగా, రికార్డ్ అసిస్టెంట్ రామిరెడ్డిని క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈఓ రమాదేవి తెలిపారు. ఇక పాల్వంచ మండ లంలోని పెద్దమ్మ తల్లి ఆలయ జూనియర్ అసి స్టెంట్ టి.నర్సింహులును అన్నపురెడ్డిపల్లిలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి, అన్నపురెడ్డిపల్లి ఆలయ జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్‌ను పెద్దమ్మగుడికి బదిలీ చేశారు.

పీపీకి ప్రశంసపత్రం



ప్రశంసపత్రం అందుకుంటున్న పీపీ

కొత్తగూడెంటౌన్: జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూ టర్ పోసాని రాధాకృష్ణమూర్తి డీజీపీ జితేందర్, అధికారుల నుంచి ప్రశంసపత్రం అందుకు న్నారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన వాదించిన కేసులకు గాను ప్రశంసపత్రం అందజేసి అభినందించారు. పీపీని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తదితరులు అభినందించారు.

గులాబీ పోరుబాట..

సీతారామ ప్రాజెక్టు నీటి సరఫరా విషయంలో జిల్లాకు న్యాయం చేయాలంటూ కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న పోరాటాల సరసన భారత రాష్ట్ర సమితి కూడా చేరనుంది. ఈ మేరకు ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు కార్యాచర ణ సిద్ధం చేసుకుంటున్నారు.

– సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం



సీతారామ ప్రాజెక్టు (ఫైల్)

ఖరీఫ్ సీజన్‌లో నీరందించేలా 'సీతారామ' యాక్షన్ ప్లాన్

- తొలి ఆయకట్టు అంతా ఖమ్మం జిల్లాలోనే..
- 'భద్రాద్రి'కి న్యాయం చేయాలంటున్న కమ్యూనిస్టులు
- ప్రాజెక్టు నీళ్లు మాకూ ఇవ్వాలంటున్న బీఆర్‌ఎస్ 'మాజీ'లు

సాగర్‌కు గోదావరి నీరు..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ నియోజక వర్గాలకు గోదావరి నుంచి సాగు నీరందించే లక్ష్యం తో దివంతగ మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ఎత్తిపో తల పథకాలకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ రెండు పథకాలను కలిపి 'సీతారామ'గా సరికొత్త ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. 2016లో ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభం కాగా ఇప్పటి వరకు రూ.8వేల కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ ఖరీఫ్ సీజన్‌లోనే 1.50 లక్షల ఎక రాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు సీతారామ నీరు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు పంప్‌హౌ స్‌లను చకచకా సిద్ధం చేయడంతో పాటు కొత్తగా రాజీవ్ కెనాల్ (ఏన్కూరు లింక్ కెనాల్) పనులు చేప ట్టింది. అయితే తొలిదశలో సాగునీరు అందే ఆయ కట్టు అంతా ఖమ్మం జిల్లా పరిధిలోనే ఉంది.

కదిలిన కమ్యూనిస్టులు..

సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాకు ఆశిం చిన స్థాయిలో ప్రయోజనం కలగడం లేదంటూ కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికే గొంతు విప్పాయి. నీరు, భూమి వంటి సహజ వనరులు ఇక్కడి నుంచి తీసుకుని సాగునీరు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తు న్నాయి. సీతారామ ద్వారా కాకుంటే ప్రత్యేక ఎత్తిపో తలతో అయినా కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు సీతారామ డిజైన్ మార్చడం ద్వారా ఇల్లెందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారంటూ సీపీఐ ఎంఎల్ (మా స్‌లైన్) ఆధ్వర్యంలో నిరవధికంగా నిరసన, ఆం దోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

తెరపైకి మార్లెళ్లపాడు, ఇల్లెందు

సీతారామ ప్రాజెక్టు డిజైన్‌తో ఆది నుంచీ భద్రాచ లం, పినపాక నియోజకవర్గాలకు పెద్దగా ప్రయో జనం లేదు. దీంతో మార్లెళ్లపాడు ఎత్తిపోతల పథ కానికి అప్పట్లో విప్ హోదాలో రేగా కాంతారావు అనుమతులు సాధించారు. ఈ మేరకు రూ.90 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఆ తర్వాత పనులు ముందుకు సాగలేదు. మరోవైపు రీ డిజైన్‌తో అన్యాయం జరు గుతోందని అప్పటి ఎమ్మెల్యే హరిప్రియ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఇల్లెందు నియోజకవర్గంలో 1.15 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా రూ.3,500 కోట్లతో అదనపు డీపీఆర్ సిద్ధం చేశారు. అయితే ఆ తర్వాత ఎలాంటి పురోగతీ లేదు. దీంతో ఈ రెండు అంశాలపై బీఆర్‌ఎస్ నేతలు పోరాటాలకు రెడీ అవుతున్నారు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయం వేడెక్కనుంది.

గొంతు విప్పనున్న బీఆర్‌ఎస్ నేతలు

సీతారామ ప్రాజెక్టుపై ఇప్పుడు గులాబీ నేత లు తమ స్వరం వినిపించేందుకు సిద్ధమవుతు న్నారు. పినపాక నియోజకవర్గానికి సీతారామ ద్వారా నీళ్లు ఇవ్వాలనే డిమాండ్‌తో బుధ వారం మణుగూరులో ధర్నా చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రకటించారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని ఇల్లెందులో చేపట్టాలని నిర్ణ యించినా చివరకు మణుగూరును ఎంపిక చేశారు. ఆ తర్వాత దశలవారీగా ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాల్లో ఆందోళన, నిరసనలకు గులాబీ నేతలు కార్యా చరణ సిద్ధం చేస్తున్నారు.

'సీతారామ' పనుల్లో వేగం పెంచాలి

- పంప్‌హౌస్ సందర్శనలో కలెక్టర్ పాటిల్
- ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచన

ములకలపల్లి : సీతారామ పంప్‌హౌస్ పనుల్లో వేగం పంచి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ములకలప ల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ – 2ను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్ట్‌లో పనుల పురోగతిపై నీటి పారుదలశాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి మాట్లాడుతూ 40 మెగావాట్ల సామర్థ్యం గల ఆరు మోటార్లు వినియోగిస్తున్నామని, త్వరలోనే పూర్తవు తాయని వివరించారు. ఆ తర్వాత కమలాపురం పం ప్‌హౌస్ –3 పనులు ప్రారంభించి ట్రయల్‌రన్ చేస్తా మని చెప్పారు. అనంతరం కలెక్టర్ చైనా నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులతో మాట్లాడారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిం చాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలోని ఆనం దపురం గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ స్థానికుల తో మాట్లాడారు. భగీరథ నీళ్ల సరఫరాపై ఆరా తీశాక జ్వరాల నియంత్రణపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈఈ సురేశ్‌కుమార్, ఏఈ రామన్, తహ సీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య, ఏఈలు వరప్రసాద్, సురేశ్ పాల్గొన్నారు.

పోడు రైతులకు వ్యవసాయ రుణాలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): పోడు రైతులకు వ్యవ సాయ రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం డీఎఫ్‌ఓ కృష్ణగౌడ్, ఐటీడీఏ పీఓ రాహుల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రైతులందరికీ సురక్ష, జీవన జ్యోతి బీమా చేయించే క్రమాన ఒత్తిడి తేవద్దన్నారు. బ్యాంకర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించి రుణ మం జూరుపై దిశానిర్దేశం చేయాలని పీఓ రాహుల్‌కు సూచించారు. జిల్లాలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తీసుకున్న 23 మంది మహిళలకు రుణం ఇప్పించాలని, పోడు వ్యవసాయం చేసే రైతులు బోర్లు వేసేందుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ ఎస్‌ఈ భీకంసింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంరెడ్డి, డీపీఓ బాబురావు పాల్గొన్నారు.



ఆనందపురంలో భగీరథ నీటి క్లోరినేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ పాటిల్

గుంతలతో ప్రమాదం



గుంత పూడుస్తున్న కలెక్టర్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం రోడ్లపై గుంతలు వెంటనే పూడ్చివేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రైల్వే అం డర్ బ్రిడ్జి వద్ద గుంతను మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం ఆయన పూడ్చి మాట్లాడారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా 10 నిమి షాల్లో గుంతలను పూడ్చే రెడీమేడ్ కోల్డ్ మిక్స్ వినియోగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతా లక్ష్మి, కమిషనర్ శేషాంజన్‌స్వామి, స్థానిక కౌన్సి లర్లు రుక్మాంగధర్ బండారి, ఆమని, డీఈ రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చారి, చౌహాన్ పాల్గొన్నారు.

పార్టీ ఆఫీసులే ఉద్యమ కేంద్రాలు

- కమ్యూనిస్టుల అవసరాన్ని అందరూ గుర్తిస్తున్నారు ..
- ప్రధాని మోదీది బ్లాక్‌మెయిల్ రాజకీయం
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



మాట్లాడుతున్న నారాయణ, పక్కన కూనంనేని

చుంచుపల్లి: కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా విలసిల్లాలని సీపీఐ జాతీయ కార్యద ర్శి డాక్టర్.కె.నారాయణ అన్నారు. చుంచుపల్లి మం డల పార్టీ కార్యాలయాన్ని (రజబ్ అలీ భవన్) మం గళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రజబ్ అలీ కాలం నాటి రాజకీయా లకు, నేటి రాజకీయాలకు ఎంతో తేడా ఉందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తెరలేపారని, బెదిరింపులకు పాల్ప డుతూ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఇటీ వలి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తా యని ప్రగల్భాలు పలికినా 240 మాత్రమే వచ్చా యని, ప్రభుత్వ ఏర్పాటుకు సంఖ్యాబలం లేకున్నా ఏపీలో టీడీపీ, బిహార్‌లో సమాజ్‌వాదీ పార్టీతో జత కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, అతి తక్కువ ఓట్లతో గెలిచిన రెండో ప్రధానిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్‌ను అం బానీ, అదానీలకు అనుకూలంగా తీర్చి దిద్దారని, వ్యాపారుల జీఎస్టీ 33 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి, చెప్పులపై 5 నుంచి 18 శాతానికి పెం చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అగౌరవ పరిచే సంప్రదాయాన్ని గతంలో బీఆర్ ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నా యని అన్నారు. దేశంలో నానాటికీ పెరుగుతున్న విపత్కర పరిస్థితులను చూస్తున్న ప్రజలు కమ్యూ నిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నారని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లా డుతూ సుమారు 40 ఏళ్ల పాటు ఈ ప్రాంతం కమ్యూనిస్టుల కంచుకోటని, తాను కొత్తగూడెం వచ్చిన తొలినాళ్ల నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు. నియోజవర్గ అభివృద్ధిలో సీపీఐ కృషి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు సాబీర్ పాషా, పోటు ప్రసాద్, నాయ కులు వాసిరెడ్డి సీతారామయ్య, సీహెచ్ మాధవ రావు, కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీని వాసరావు, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకన్న, వాసి రెడ్డి మురళి, పూర్ణచంద్రరావు, సాయిబాబు, బి కేశ వరావు, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

కేరళలోని వయనాడ్ వరద బాధితులకు జిల్లాలో సేకరించిన రూ.60 వేల సహాయ నిధి చెక్కును నారాయణకు కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషా అందించారు. అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు నిధి వసూలు కార్య క్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

పోస్టాఫీస్‌ల్లో జాతీయ జెండాల విక్రయం

ఖమ్మంగాంధీచౌక్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పుర స్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా పోస్టాఫీస్‌ల్లో జాతీయ జెండాల విక్రయానికి ఏర్పా ట్లు చేశారు. 20 x 30 సైజ్ జాతీయ జెండా ధర రూ.25గా నిర్ణయించారు. ఈనెల 13వరకు జాతీయ జెండాలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో బుక్ చేసు కునే అవకాశం ఉండగా, 14వరకు నేరుగా కూడా విక్రయిస్తామని అధికారులు తెలిపారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమ యంలో జయశంకర్ పోషించిన పాత్ర మరువలే నిదన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్ భాష ల్లో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉందన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమం లో సీపీఓ శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమాధికారి అనసూర్య, బీసీ సంక్షేమాధికారి ఇందిర, ఉద్యాన అధికారి సూర్యనారాయణ, జిల్లా పరిపాల నాధికారి గన్యా తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కలెక్టర్ పాటిల్, అదనపు కలెక్టర్

జలశక్తి అభియాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

కేంద్ర నోడల్ అధికారి ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్

సూపర్‌బజార్(కొత్తగూడెం)/చుంచుపల్లి/ ములక లపల్లి/ పాల్వంచరూరల్ : భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్‌ను జిల్లా లో పకడ్బందీగా నిర్వహించాలని జలశక్తి అభి యాన్, జల జీవన మిషన్ కేంద్ర నోడల్ అధికారి ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్ అన్నారు. ఐడీఓసీలో మంగ ళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. 'క్యాచ్ ద రెయిన్ వెన్ ఇట్ ఫాల్స్' అంశంపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. జిల్లా లోని నీటి వనరుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమ ణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో సామూహిక, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం, మొక్కల పెంపకం వంటి చర్యలు చేప ట్టాలని అన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లా డుతూ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి క్యాచ్ ద రెయిన్ క్యాంపెయిన్ చేపట్టామని తెలిపారు. జిల్లాలో గత ఆరేళ్లుగా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వర్షపు నీరు వృ థా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



మాట్లాడుతున్న ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్, పక్కన కలెక్టర్ పాటిల్

ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. గ్రామసభల ద్వారా నీటి సంరక్షణ పను లను గుర్తించామని చెప్పారు. అనంతరం గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ కేంద్రాన్ని సభ్యులు పరిశీలిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర జలశక్తి అభియాన్ టెక్ని కల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ విట్టల్, డీఎఫ్‌ఓ కృష్ణ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, జిల్లా నీటిపారు దల శాఖ అధికారి అర్జున్ రావు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ పాల్గొన్నారు.

నీటి పొదుపు పాటించాలి

ప్రతి ఒక్కరూ నీటి పొదుపు పాటించాలని జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ ఆఫీసర్ ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్, గ్రౌండ్‌వాటర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాస విట్టల్ పిలుపునిచ్చారు. ములకలపల్లిలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నీటి వృథాను అరికట్టడం బాధ్యతగా భావించాలన్నారు. నీటి వాడకం నియంత్రణలో మహిళలు చైతన్యమైతే అనూహ్య మార్పులు వస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన పచ్చళ్లు, ఇతర ఉత్పత్తులను పరిశీలించారు. అనం తరం పాల్వంచ మండలం కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించారు. డీర్‌పార్కులో దుప్పు లను వీక్షించి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమం లో డీఆర్‌డీఓ విద్యాచందన, ఏడీఆర్‌డీఓ (ఈజీఎస్) రవికుమార్, ములకలపల్లి మండల ప్రత్యేకాధికారి రమేశ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మహాల క్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య, ఐకేపీ ఏపీఎం సంపత్‌కుమా ర్, ఈజీఎస్ ఏపీఓ హుస్సేన్, జీపీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

పాలేరు.. మళ్లీ జలకళ



కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ జలకళ సంతరించుకుంది. రిజర్వాయర్‌కు సోమవారం సాగర్ జలాలు చేరగా నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 17 అడుగులు దాటింది. అంతేకాక సాగర్ నుంచి ఇన్‌ఫ్లో 1,500 క్యూసెక్కుల నుంచి 2,500 క్యూసెక్కులకు పెరిగింది. ఇప్పటికే పాత కాల్వ, భక్తరామదాసు ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు ఎడమ కాల్వ ద్వారా బుధవారం జిల్లాలోని ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. రిజర్వాయర్ నీటిమట్టం 20 అడుగులు దాటితేనే నీరు విడుదల చేయాలని భావించినా, రైతుల వినతితో ముందస్తు విడుదలకు సిద్ధమయ్యారు. ఈ ఏర్పాట్లను ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ రత్నకుమారి పరిశీలించారు. - కూసుమంచి

వైరా.. రికార్డుస్థాయిలో నీటి మట్టం



వైరా రిజర్వాయర్ నీటిమట్టం మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఒకేరోజు 2.50 అడుగుల మేర పెరిగింది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో రిజర్వాయర్‌లోకి భారీగా వరద వచ్చి చేరింది. సుమారు 9వేల క్యూసెక్కుల నీరు చేరడంతో నీటిమట్టం 15.9 అడుగులకు చేరగా.. మంగళవారం రాత్రికి 17 అడుగులకు చేరే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్ తెలిపారు. కాగా, కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగు అవసరాలకు 180 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. వరద ఇలాగే కొనసాగితే రెండు రోజుల్లో రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టమైన 18.9 అడుగుల దాటి అలుగు పోసే అవకాశముందని తెలిపారు. - వైరా

శకం ముగిసింది.. శకలాలు మిగిలాయి

- కేటీపీఎస్‌లో టవర్ల కూల్చివేతకు రూ.70 లక్షల వ్యయం?
- 2,400 కేజీల పేలుడు పదార్థాల వినియోగం



టవర్లు కూల్చివేసిన చోట మిగిలిన ఆనవాళ్లు

పాల్వంచ: జపాన్ టెక్నాలజీతో పాల్వంచ కేంద్రం గా నిర్మించిన కేటీపీఎస్ ఓఅండ్‌ఎం(పాత ప్లాంట్) శకం ముగిసింది. కాలం చెల్లిన కర్మాగారం తొలగిం పు పనులను ముంబైకి చెందిన హెచ్‌ఆర్ కమ ర్షియల్ సంస్థ చేపట్టింది. ఇందులో చివరి ఘట్టమైన ఎనిమిది టవర్ల కూల్చివేత బాధ్యత ఎక్స్‌క్యూడ్ కం పెనీకి అప్పగించారు. ఈ మేరకు సోమవారం టవ ర్లను కూల్చివేయగా.. ఓఅండ్‌ఎం ప్లాంట్ ముగిసిన అధ్యాయంగా మిగిలిపోయింది. ఇన్నాళ్లు అంతె త్తున కనిపించే టవర్లు లేకపోవడంతో మంగళ వారం ఉదయం అక్కడ మిగిలిన శకలాలను చూస్తూ స్థానికులు వాటి ప్రత్యేకతల గురించి చెప్పుకున్నారు. కాగా, టవర్ల కూల్చివేత పనులు ప్రశాంతంగా ముగియడంతో ఎక్స్‌క్యూడ్ సంస్థ డైరె క్టర్ ఆనంద్‌శర్మతో పాటు ప్రతినిధులు తిరిగి ఢిల్లీకి బయలుదేరారు.

రూ.70 లక్షల ఖర్చు?

1965–78 సంవత్సరాల్లో కేటీపీఎస్ ఓఅండ్‌ఎం కర్మాగారాన్ని నిర్మించారు. ఇందులో 102, 115 మీటర్ల ఎత్తయిన టవర్ల కూల్చివేత అంశం రాష్ట్రవ్యా ప్తంగా చర్చకు దారి తీసింది. స్థానికులు ప్రత్యక్షం గా, ఇతర ప్రాంతాల వారు టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలను ఆసక్తిగా తిలకిం చారు. కాగా, టవర్ల కూల్చివేతకు ఎక్సిక్యూడ్ కం పెనీ రూ.70 లక్షలకు ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తుండగా.. సుమారు 2,400 కేజీల పేలుడు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం. ఇంప్లో షన్ పద్ధతిలో టవర్లు ఎక్కడికక్కడే కుప్పకూలేలా పనులు చేపట్టారు. ఈ తరహా నిర్మాణం పూర్తికావ డానికి ఏడాది సమయం పట్టనుండగా.. కూల్చడా నికి ఎనిమిది సెకన్లు మించకపోవడం గమనార్హం. కాగా, కూలింగ్ టవర్ల కూల్చివేతతో కర్మాగారం పరిసరాలు బోసిపోయి కనిపిస్తున్నాయి.

క్లుప్తంగా

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జయశంకర్



జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఐటీడీఏ పీఓ, ఏపీఓలు

భద్రాచలం: తెలంగాణ పోరాటంలో స్ఫూర్తిగా నిలిచిన ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివని ఐటీడీఏ పీఓ బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయశంకర్ 90వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, అక్రమాలను నిలదీసి నినందించిన సార్ ఈ రాష్ట్ర సాధనకు కీలకమైన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో డేవిడ్‌రాజ్, మణెమ్మ, నాగార్జున్‌రావు, తానాజీ, శ్రీనివాస్, రమణయ్య, అశోక్, భాస్కరన్, మునీర్‌పాషా, ఉదయ్‌కుమార్, నరేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితమే త్యాగం చేసిన వ్యక్తి..



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్

కొత్తగూడెంటౌన్: తెలంగాణ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు జయశంకర్ సార్ అని జిల్లా అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) పరితోష్ పంకజ్ అన్నారు. మంగళవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాయడంతో పాటు దేశ, విదేశాల్లోనూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై అనేక ప్రసంగాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు అబ్దుల్ రెహమాన్, మల్లయ్యస్వామి, ఈఓ జయరాజు, టూటౌన్ సీఐ రమేశ్‌కుమార్, త్రీటౌన్ సీఐ శివకుమార్, ఎంటీఓ సుధాకర్, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, ఆర్ఐ హోంగార్డ్స్ నర్సింహారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ధర్నాలు, 21న దీక్ష

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లన్నీ సింగరేణికే కేటాయించాలనే డిమాండ్‌తో ఈనెల 8న కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యాదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని ఇటీవల ఆందోళనలు చేపట్టినా కేంద్రం స్పందించకపోవడంతో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక(హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, టీఎస్ యూఎస్, ఐఎఫ్‌టీయూ(ఎస్‌వీ), ఏఐటీఎఫ్‌యూ, టీఎన్‌టీయూసీ) ఆధ్వర్యాన ఉద్యమాలకు దిగుతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు 8న కొత్తగూడెంలో, 9న మణుగూరులో, 12న భూపాలపల్లి, ఈనెల 14న గోదావరిఖని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించడమే కాక 21వ తేదీన కొత్తగూడెంలో నిరాహారదీక్ష చేపడుతామని తెలిపారు. ఈకార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రియాజ్ కోరారు.

డీసీసీబీ పాలకవర్గ సమావేశం నిర్వహించాలి

ఖమ్మంవ్యవసాయం: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని డైరెక్టర్లు లక్కినేని సురేందర్‌రావు, జనగం కోటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సహకార అధికారికి మంగళవారం వారు వినతిపత్రం అందజేశారు. మూడు నెలలకోసారి నిర్వహించాల్సిన సమావేశాన్ని ఐదు నెలలు గడిచినా నిర్వహించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రుణమాఫీ, కొత్త రుణాలు ఇవ్వాల్సి ఉన్నందున వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

ఏడుగురు జీఎంల బదిలీ, ఇద్దరు ఏజీఎంలకు పదోన్నతి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి పరిధి వివిధ ఏరియాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఏడుగురు జీఎంలను బదిలీ చేశారు. అలాగే, ఇద్దరు అడిషనల్ జీఎంలకు జీఎంలుగా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేట్(ఆర్అండ్‌డీ) విభాగం జీఎం సయ్యద్ సుభానీని సింగరేణి చైర్మన్ భవన్ సీడీఎన్‌గా, బెల్లంపల్లి ఏరియాలో జీఎం డి.రవిప్రసాద్‌ను జీఎం మార్కెంటింగ్ (హైదరాబాద్)గా, మందమర్రి జీఎం ఎ.మనోహర్‌ను కార్పొరేట్ ఎన్విరాల్‌మెంట్ జీఎంగా, ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్‌ను కార్పొరేట్ సేఫ్టీ జీఎంగా, జీఎం మార్కెటింగ్ (హైదరాబాద్) జి.దేవేందర్‌ను మందమర్రి జీఎంగా, జీఎం (బిజినెస్ డెవలప్‌మెంట్) సుశంత సాహును జీఎం క్వాలిటీ (కొత్తగూడెం రీజియన్)గా, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని జీఎం లలిత్‌కుమార్‌ను ఆర్జీ–1 జీఎంగా బదిలీ చేశారు. అలాగే, ఆర్జీ–1 ఏరియా జీడీకే–1 గ్రూప్ ఏజెంట్ బానోత్ సైదులుకు జీఎంగా పదోన్నతి కల్పించి కార్పొరేట్ (ఆర్అండ్ డీ) జీఎంగా, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్ ఎం.శ్రీనివాస్‌కు పదోన్నతి కల్పించి బెల్లంపల్లి ఏరియా జీఎంగా నియమించారు.

ఏజెన్సీలో 'బైక్' అంబులెన్స్‌లు

- భద్రాచలం చేరుకున్న పది ద్విచక్రవాహనాలు
- ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించిన అధికారులు
- మరమ్మతుల అనంతరం ఐటీడీఏకు అందజేత



వైటీసీ ప్రాంగణంలో బైక్‌లకు ట్రయల్స్ నిర్వహిస్తున్న అధికారులు

భద్రాచలం: ఏజెన్సీలో రహదారులు సరిగా లేని మారుమూల గ్రామాల్లో అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు గాను 'బైక్ అంబులెన్స్'లు భద్రాచలం చేరుకున్నాయి. అవెంజర్ ఫస్ట్ రెస్పాండర్ అంబులెన్స్‌లుగా ప్రభుత్వం నామకరణం చేసిన పది ద్విచక్రవాహనాలు ప్రస్తుతం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ భవనంలో ఉన్నాయి. వీటికి ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. పది వాహనాలను ట్రయల్స్ వేసి మైనర్ రిపేర్లను గుర్తించారు.

త్వరలో ఐటీడీఏ తరఫున అధికారికంగా

ములుగు జిల్లాలో జరిగిన సమ్మక్క, సారక్క జాతరలో అత్యవసర వైద్య సేవలను అందించేందుకు, ప్రమాదం, అస్వస్థతకు గురైన వారిని సులువుగా ఆస్పత్రికి చేర్చేందుకు ఈ ద్విచక్ర వాహనాలను వినియోగించారు. అనంతరం ఇవి నిరుపయోగంగా ఉండటంతో అధికారుల చొరవతో పలు ఐటీడీఏలకు కేటాయించారు. వీటిలో పదింటిని భద్రాచలం ఐటీడీఏకు పంపారు. కాగా ప్రస్తుతం ట్రయల్స్‌లో గుర్తించిన రిపేర్లను అన్నింటినీ చేయించి పూర్తి ఫిట్‌గా ఉన్న అనంతరం భద్రాచలం ఐటీడీఏ పీఓకు అందజేయనున్నారు. వైద్యశాఖ, ఇతర అధికారులతో పీఓ రాహుల్ సమీక్షించిన అనంతరం అధికారికంగా భద్రాచలం ఏజెన్సీలో ఈ ద్విచక్ర వాహనాలు అత్యవసర వైద్య సేవలను అందించనున్నాయి.

ప్రయత్నం మంచిదే కానీ..?

బైక్‌ల ద్వారా మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందించాలనే ప్రయత్నం మంచిదే కానీ ఎంత మేర విజయవంతం అవుతాయోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఎన్నో రహదారి సౌకర్యంలేని గ్రామాలున్నాయి. వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగితే అత్యవసర సేవలపై గిరిజనులు ఆశలు వదులుకోవాల్సిందే. అలాంటి గ్రామాలకు ఈ కాలంలో వెళ్లగలుగుతాయా? వెళ్లినా కేవలం పది వాహనాలు సరిపోతాయా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గర్భిణీలు, జ్వర పీడితుల ను వర్షాకాలంలో ఆస్పత్రికి తరలించేందుకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ వాహనాలు కేవలం ప్రాథమిక చికిత్సను అందించేందుకే ఉపయోగపడతాయి కానీ వారిని పీహెచ్‌సీలకు తరలించటం కష్టసాధ్యమేనని వైద్యశాఖ అధికారులే చర్చించుకుంటున్నారు. ద్విచక్ర వాహనాల ద్వారా అత్యవసర సేవలను అందించే ప్రయత్నం మంచిదే కానీ ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు నిరంతరం ఎమర్జెన్సీ వైద్య సేవలను అందించే విధంగా మరింత పటిష్ట చర్యలను చేపట్టాలని ఏజెన్సీగిరిజనులు వేడుకుంటున్నారు.

అన్నీ పరీక్షించిన తర్వాతే..

ప్రస్తుతానికి పది ద్విచక్ర అంబులెన్స్‌లు భద్రాచలం చేరుకున్నాయి. వీటిని పరీక్షించి మరమ్మతులు చేయిస్తున్నాం. అనంతరం ఐటీడీఏ అధికారులకు అందజేసి పీఓ ఆదేశాల మేరకు అవసరమైన చోట అత్యవసర సేవలను అందించేందుకు వినియోగించనున్నాం.

– భాస్కర్‌నాయక్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ

విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం..

- అటవీ సంపదకు, జంతువులకు హాని కలగకుండా విద్యుత్ లైన్లు
- ఐటీడీఏ పీఓ రాహుల్



కాలినడకన వెళ్తున్న ఐటీడీఏ పీఓ రాహుల్

బూర్గంపాడు: మారుమూల ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ అన్నారు. బూర్గంపాడు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమకు విద్యుత్ సౌకర్యం లేకపోవటంతో వర్షాల ఆధారంగానే పంటలు సాగు చేసుకోవాల్సి వస్తోందని పీఓకు విన్నవించారు. వారి అభ్యర్థన మేరకు మంగళవారం పీఓ రోడ్డు కూడా లేని దారిలో మూడు కిలోమీటర్లు నడిచి గోపాలపురం గిరిజనులు సాగుచేస్తున్న పోడుభూములను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్లు వేసేందుకు గల ఆటంకాలేమిటని విద్యుత్‌శాఖ అధికారులను అడిగారు. విద్యుత్ లైన్లు వేయాలంటే 50 స్తంభాలు వేయాలని, ఇందులో కొంత అటవీశాఖ భూమిలో వేయాల్సి ఉంటుందని, అటవీశాఖ అభ్యంతరాలతో విద్యుత్ సౌకర్యం కల్పించలేకపోతున్నామని వారు చెప్పారు. విద్యుత్ లైన్ల వల్ల ఉన్న ఇబ్బందులేమిటని పీఓ ఫారెస్ట్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ లైన్లతో అటవీ జంతువులకు హాని కలుగుందని, విద్యుత్ తీగలను అమర్చి అడవి జంతువులను వేటాడే అవకాశాలున్నాయని, రైతులు పంటలను కాపాడుకునేందుకు చేల చుట్టూ విద్యుత్ తీగలతో కంచెలు కూడా ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని వారు వివరించారు. విద్యుత్, అటవీ శాఖ అధికారుల వాదనలు విన్న తరువాత పీఓ మాట్లాడుతూ.. అటవీ సందదకు, అటవీ జంతువులకు హాని జరగకుండా గిరిజనులు సాగు చేసుకునే భూములకు విద్యుత్ లైన్లు వేసేందుకు రెండు శాఖలు సమన్వయంతో పని చేసి, వెసులుబాటు కల్పించాలని సూచించారు. పోడు భూములకు పట్టాలున్న రైతులకు మాత్రమే విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. రైతులు కూడా ఆర్గానిక్ పంటల సాగుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీ ఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ (పవర్) మున్నీరుపాషా, ఎఫ్ఆర్ఓ సురేశ్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి, లైన్‌మెన్ శోభన్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

దాడి చేసిన ఇద్దరిపై కేసు

పాల్వంచ: ఫ్రెండ్‌షిప్‌డే నాడు పిల్లలు గొడవ పడుతుండగా అడ్డుకుని హెచ్చరించడంతో దాన్ని మనసులో పెట్టుకుని ఇద్దరు దాడికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని బొల్లేరుగూడెంనకు చెందిన ఫొటోగ్రాఫర్ బోగి ఉదయ్‌కుమార్ ఇంటి ముందు ఈ నెల 4వ తేదీన ఫ్రెండ్‌షిప్‌డే సందర్భంగా ఇద్దరు పిల్లలు గొడవ పడుతున్నారు. వారిని ఉదయ్‌కుమార్ మందలించాడు. పిల్లల మేనమామ, కేటీపీఎస్ ఆర్టిజన్ గార్లపాటి సురేశ్, రాజేష్ కలిసి ఉదయ్‌కుమార్ ఇంటికి వెళ్లి దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్ఐ డి.రాఘవయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగరేణి కార్మికుడి చేతికి గాయం



చికిత్స పొందుతున్న శ్రావణ్‌కుమార్

మణుగూరురూరల్: సింగరేణి కార్మికుడి చేతికి గాయమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మణుగూరు ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న శ్రావణ్‌కుమార్ గేర్ బాక్స్ వద్ద మరమ్మతులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు గేర్ బాక్స్ మధ్యలో అతని కుడిచేతి వేలు పడి తెగింది. గమనించిన తోటి కార్మికులు సింగరేణి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో కంపెనీకి చెందిన ప్రైవేట్ వాహనంలో సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

30 లీటర్ల గుడుంబా పట్టివేత

టేకులపల్లి: అక్రమంగా తరలిస్తున్న 30 లీటర్ల గుడుంబాను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. టేకులపల్లి ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం.. వెంకట్యాతండా శివారు నర్సాయిగూడెం గ్రామానికి వెళ్లే దారి వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు 30 లీటర్ల గుడుంబా తరలిస్తూ పట్టుబడ్డారు. దాసుతండాకు చెందిన బానోత్ బన్సీలాల్, బానోత్ రవి మహబూబాబాద్‌లో కొని టేకులపల్లిలో విక్రయించేందుకు తీసుకొస్తున్నట్లు విచారణలో తేలిందని, ఇద్దరిని అరెస్టు చేసి, గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

దాడి చేసిన హోటల్ సిబ్బందిపై కేసు

పాల్వంచ: వ్యక్తిపై దాడి చేసిన నలుగురు హోటల్ సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని రాంనగర్ ఏరియాకు చెందిన కారుడ్రైవర్ షేక్ ఖాజాపాషాపై జూలై 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఇంటి పక్కనే ఉండే స్పైసీ హోటల్ సిబ్బంది ఆకాష్, సుధీర్, సాయి, మరో వ్యక్తి కలిసి దాడికి పాల్పడ్డారు. మంగళవారం ఖాజా పాషా తల్లి షేక్ హఫీజా తహేర్‌బేగం ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాఘవయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురండి..



దేవరనాగారంవాసులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్

కరకగూడెం: సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలను మరింత చైతన్య పరచాలని డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన కరకగూడెం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులతో మర్యాదగా మెలగాలని సూచించారు. అనంతరం దేవరనాగారం, పాపాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలను సందర్శించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కార్యాలయ సీసీ శ్రీనివాస్, కరకగూడెం వైద్యాధికారి కారం మధు, హెచ్ఈఓ పోలెబోయిన కృష్ణయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించాలి

పినపాక: మండలవ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని పినపాక ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. జ్వరాల గురించి ఆరా తీసి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. నూతన భవనాన్ని పరిశీలించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి దుర్గాభవాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై కేసు

అశ్వారావుపేటరూరల్: ఓ రైతుకు చెందిన పామాయిల్ తోట ఆక్రమణకు యత్నిస్తున్న ఐదుగురు వ్యక్తులపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఏఎస్ఐ యాకూబ్ అలీ కథనం ప్రకారం.. మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ శివారులో అశ్వారావుపేటకు చెందిన గొట్టపు వెంకట అప్పారావుకు రెండు ఎకరాల 15 కుంటల పట్టా వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలో కొన్నేళ్లుగా రైతు పామాయిల్ తోటను సాగు చేస్తున్నాడు. కాగా, వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన కణితి వెంకటేశ్, కుంజా ప్రవీణ్‌కుమార్, తాటి ప్రవీణ్‌కుమార్, తాటి లక్ష్మణుడు, కుర్స సహదేవుడు కలిసి పామాయిల్ తోట భూమి తమదేనని, పొలం కంచెను ధ్వంసం చేయడంతోపాటు ఆక్రమణకు యత్నిస్తున్నట్లు బాధిత రైతు ఫిర్యాదు చేశారు. రైతు ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో ఆరుగురు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెంరూరల్: ఓ వ్యక్తిపై దాడి చేసి, బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేసిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం డీఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల గ్రామానికి చెందిన పడిగా బేబీకి తిరుపతితో పరిచయం ఉంది. గత నెల 1వ తేదీన ఇద్దరూ కలిసి కారులో అశెట్టిపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడి వెళ్లాక బేబీ.. సోడెపోగు నాగేంద్రబాబుకు ఫోన్ చేసి రమ్మనగా అతడు ఇర్ఫాన్, అరవింద్, దుర్గాప్రసాద్‌ను వెంటపెట్టుకుని అక్కడికి వచ్చాడు. తిరుపతి కంట్లో కారం చల్లి అతడి ఒంటిపై ఉన్న బంగారు గొలుసు, రూ.15 వేలు లాక్కుని పారిపోయారు. మరుసటి రోజు వారంతా పాల్వంచలోని తమ మిత్రుడు దామోదర్‌ను కలిసి బంగారు గొలుసును బేబీకి రూ.15 వేలు పంచుకున్నారు. అనంతరం ఈ నెల 6న నాగేంద్రబాబు, అరవింద్, ఇర్ఫాన్, దుర్గాప్రసాద్‌లు.. బేబీ వద్దకు వచ్చి తమకు ఇంకా డబ్బులు కావాలని అడిగారు. దీంతో బేబీ గట్టుమల్లలో బంగారు గొలుసు దాచిపెట్టానని, దానిని అమ్మి డబ్బులు ఇస్తానని చెప్పగా వారంతా మోటార్ సైకిళ్లపై గట్టుమల్ల వెళ్లారు. బంగారు గొలుసు తీసుకుని వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారిని విచారించగా మొత్తం బండారం బయటపడింది. తిరుపతిపై దాడి చేసి, చోరీ చేసిన విషయాన్ని నిందితులు ఒప్పుకున్నారని డీఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో పడిగా బేబీ, సోడెపోగు నాగేంద్రబాబు, భూపతి అరవింద్, షేక్ ఇర్ఫాన్, నక్కిడపు దుర్గాప్రసాద్, దామోదర్‌ను అరెస్ట్ చేశామని, వారి వద్ద నుంచి బంగారం, ద్విచక్రవాహనాలు, మొబైళ్లను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ వెల్లడించారు. సాంకేతికతను ఉపయోగించి చాకచక్యంగా కేసు ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు ప్రవీణ్, సుమన్, రామారావు, రమణారెడ్డిని ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గంజాయి రవాణా కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు

కొత్తగూడెంటౌన్: గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా విధిస్తూ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. 2023, మే 29న పోలీసులు భద్రాచలంలోని కూనవరం రోడ్డువద్ద తనిఖీలు నిర్వహిసుండగా ట్రాక్టర్లను ఆపి తనిఖీచేశారు. అందులో రూ.97 లక్షల విలువైన 485 కేజీల గంజాయి లభించింది. ట్రాక్టర్లకు పైలట్‌గా కారులో వస్తున్న కౌసల్య అర్జున్‌సింగ్, కౌసల్య నందిని పరారయ్యారు. దీంతో పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్లు ఒడిశా రాష్ట్రం చిత్రకొండకు చెందిన రఘునాథ్ ధనంజయత్, రవీంద్రలపై కేసు నమోదుచేసి, చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయ్‌కుమార్ వాదనలు వినిపించారు. పీసీ సుధీర్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే ఘని సహకరించారు.

57 కేజీల గంజాయి పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు

భద్రాచలంఅర్బన్: కారులో తరలిస్తున్న 57 కేజీల గంజాయిని టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రమేశ్ మంగళవారం వివరాలు వెల్లడించారు. కూనవరం రోడ్డులో చేపట్టిన వాహనాల తనిఖీలో కారులో తరలిస్తున్న రూ.3.27 లక్షల విలువైన 57 కేజీల గంజాయి పట్టుబడింది. కారులోని నిందితుడు హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన ముకేశ్‌గా గుర్తించామని, ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తరలించే క్రమంలో పట్టుకున్నామని సీఐ వెల్లడించారు. నిందితుడు, గంజాయి, కారు, సెల్‌ఫోన్‌ను భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకు అప్పగించామని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ తిరుపతి యాదవ్, జిల్లా అదనపు ఎక్సైజ్ శాఖ అధికారి కరంచంద్, భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ గౌతమ్, భద్రాచలం ఎక్సైజ్ ఎస్ఐ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగభూపాలెం గ్రామంలో...

సుజాతనగర్: నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. సింగభూపాలెం గ్రామంలోని కొదుమూరి వీరబాబు కిరాణా దుకాణంలో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రూ.2 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు లభించడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు.

కిన్నెరసాని నాలుగు గేట్లు ఎత్తివేత



పాల్వంచరూరల్: 407 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన కిన్నెరసాని రిజర్వాయర్‌లోకి ఎగువన నుంచి 12,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం మంగళవారం నాటికి 405.60 అడుగులకు పెరిగింది. దీంతో ప్రాజెక్టుకు చెందిన నాలుగు గేట్లను రాత్రి సమయంలో ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేసినట్లు డ్యామ్ సైట్ పర్యవేక్షక ఇంజనీర్ తెలిపారు. కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దుమ్ముగూడెం: మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన ఏనిక విజయ్ (29) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గణేశ్ కథనం ప్రకారం.. కొంతకాలంగా విజయ్‌కి, తన భార్య అశ్వినికి మధ్య గొడవలు జరుగున్నాయి. 4 నెలల కిందట భార్య పిల్లలను వదిలేసి పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం పిల్లల్ని చూడటానికి రావడంతో మళ్లీ దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఆమె తిరిగి పుట్టింటికి వెళ్లింది. తన భార్య ఇక రాదని నిర్ణయించుకొని మంగళవారం సాయంత్రం విజయ్ పురుగులమందు తాగాడు. కుటుంబ సభ్యులు భద్రాచలం ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఏనిక జగపతిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మావోయిస్టుల లొంగుబాటు



లొంగిపోయిన మావోయిస్టులతో పోలీసులు

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లాలో అదనపు పోలీస్ సూపరింటిండెంట్ నిఖిల్ రఖేచా ఎదుట మంగళవారం ముగ్గురు మావోయిస్టులు లొంగిపోయారు. అందులో ఒకరు మహిళ ఉన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.2 లక్షల రివార్డు ప్రకటించింది.

కిరాణా దుకాణాల్లో పోలీసుల తనిఖీ



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లతో పోలీసులు

జూలూరుపాడు: మండలంలోని భేతాళపాడు, కొమ్ముగూడెం గ్రామాల్లోని కిరాణా దుకాణాల్లో మంగళవాకం జూలూరుపాడు ఎస్ఐ రాణా ప్రతాప్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. భేతాళపాడు గ్రామానికి చెందిన చలమల రమేశ్, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ బాలు కిరాణా దుకాణాల్లో రూ.8 వేల విలువైన గుట్కాప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. రమేశ్, బాలుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.